కేటీఆర్ సభకు తరలిరావాలి

తాంసి(భీంపూర్), అక్టోబర్ 23: ఆదిలాబాద్‌లో గురువారం నిర్వహించే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభకు బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు, విద్యార్థి, యువత సహా అన్ని వర్గాలు హాజరుకావాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య ఒక ప్రకటనలో కోరారు. రైతుభరోసాకు చేతులెత్తేసి, పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయని కాంగ్రెస్ సర్కార్‌ను ఎమ్మెల్యే జాదవ్ అనిల్, మాజీ మంత్రి జోగు రామన్నల ఆధ్వర్యంలో నిలదీసేందుకు అందరూ తరలిరావాలని కోరారు.

తలమడుగు, అక్టోబర్ 23: ఆదిలాబాద్‌లో గురువారం నిర్వహించే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభకు మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మండల అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

మండల మహాసభలను విజయవంతం చేయాలి

ఎదులాపురం, అక్టోబర్ 23 : ఈ నెల 25వ తేదీన నిర్వహించే సీపీఎం పార్టీ ఆదిలాబాద్ రూరల్ మండల మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు లంకా రాఘవులు పిలుపునిచ్చారు. బుధవారం ఆదిలాబాద్‌లోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాట రూపకల్పన చేసేందుకు ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకట్‌రాములు, జిల్లా కార్యదర్శి మల్లేశ్, జిల్లా నాయకులు హాజరవుతున్నందున మండలంలోని ప్రజలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి స్వామి, నాయకులు ఆశన్న, స్వామి, విష్ణు పాల్గొన్నారు.

ఏజెన్సీ చట్టాలకు లోబడి పని చేయాలి

బేల, అక్టోబర్ 23: ఆదివాసీ గ్రామాల్లో 29 శాఖలకు సంబంధించిన అధికారులు గిరిజన చట్టాలకు లోబడి పని చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడె శంకర్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ తొమ్మిది తెగల ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ రఘునాథ్, ఎంపీడీవో మహేందర్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. బేలలోని భురాన్‌పూర్ శివారం 29/ఏ సర్వేకు సంబంధించి ఇప్పటి వరకు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రాబోయే రోజుల్లో చర్యలు తీసుకొనిచో ఉద్యమాన్ని ఉధృతం చేత్తమని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షుడు సిడాం నందకుమార్, రాయిసెంటర్ అధ్యక్షుడు సోనేరావ్, ఆదివాసీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బహుజన అభ్యర్థులకు అన్యాయం చేస్తే సహించబోం

ఉట్నూర్, అక్టోబర్ 23 : జీవో నంబర్ 29తో గ్రూపు-1పరీక్షలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ బహుజన అభ్యర్థులకు అన్యాయం చేస్తే సహించబోమని బంజారా సేవా సమితి మండలాధ్యక్షుడు జాదవ్ రవి, కుమ్మరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. జీవో నంబర్ 29తో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజన అభ్యర్థులు న్యాయం చేసేలా ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా 52 శాతం ఉంది. కావున సర్వే చేపట్టాలన్నారు. బహుజనుల సమస్యను ప్రభుత్వాలు స్పందించి పరిష్కరించాలని, అన్యాయం చేస్తామంటే సహించబోమని హెచ్చరి ంచారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్, రవీందర్, శ్రీనివాస్, నర్సయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో కీలక పాత్ర

కుభీర్, అక్టోబర్ 23 : ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ఎంఈవో ఆర్ విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. బుధవారం పల్సి గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఆయన వెంట హెచ్ఎం సురేశ్ ఉన్నారు.

వాటర్ ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ

ఖానాపూర్, అక్టోబర్ 23: ఖానాపూర్ పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఒకటో వార్డు గాంధీనగర్‌లో వాటర్ ట్యాంకు నిర్మాణానికి బుధవారం మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ సంతోష్ భూమిపూజ చేశారు. అమృత్-2 పథకం ద్వారా 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు నిర్మించనున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ మనోహర్, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కొలాం గిరిజన గ్రామాలకు సౌకర్యాలు కల్పించాలి

పెంబి, అక్టోబర్ 23 : మండలంలోని కొలాం గిరిజనులు నివసిస్తున్న అన్ని గ్రామాలకు తారురోడ్లు, సీసీ రోడ్లు, తాగునీరు, ఫ్రీఫేజ్ విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్ లక్ష్మణ్‌కు వేణునగర్ గ్రామంలో కొలాం సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, కొలాం సంఘం నాయకులు భీంరావ్, లక్ష్మణ్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా నాయకులకు ఆత్మీయ సన్మానం

తలమడుగు, అక్టోబర్ 23 : నూతనంగా ఎన్నికైన పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణకుమార్ ప్రధాన కార్యదర్శికి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మండలకేంద్రంలో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, అన్ని మండలాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, జిల్లా బాడీ సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కుమ్రం సూరు వర్ధంతి

పెంబి, అక్టోబర్ 23: ఆదివాసీలు ఐక్యమత్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని తహసీల్దార్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం వేణునగర్ గ్రామంలోని ఆదివాసీ కమ్యూనిటీ భవనంలో కుమ్రం సూరు 27వ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, ఆదివాసీ నాయకులు భీంరావ్, పెద్దయ్య, ఆత్రం రమేశ్, టేకం లక్ష్మణ్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు బాగా రాయాలి

సోన్, అక్టోబర్ 23: విద్యార్థులు ఇప్పటివరకు చదువుకున్న విషయాలను పరీక్షల్లో బాగా రాసి మంచి మార్కులు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం నిర్మల్ మండలంలోని అనంతపేట్ గ్రామ సమీపంలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎస్ఏ 1 పరీక్షలను పరిశీలించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల సిబ్బంది ఉన్నారు.

మానసిక పరివర్తన తెచ్చుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 23: జైలులో ఉండే ఖైదీలు చేసిన పొరపాట్లను సరిదిద్దుకునేందుకు మానసిక పరివర్తన ఎంతో ముఖ్యమని నిర్మల్ సీనియర్ సివిల్ జడ్జి రాధిక అన్నారు. బుధవారం నిర్మల్ సబ్‌జైలులో మానసిక ఆరోగ్యంపై నిర్వహించిన సదస్సుకు ఆమె హాజరై మాట్లాడారు. జైలులో ఉండే ఖైదీలకు కూడా కొన్ని హక్కులుంటాయన్నారు. మానసిక వైద్యులు అల్లాడి సురేశ్ మాట్లాడుతూ ఒత్తిడితో బాధపడుతున్న వారు టోల్‌ఫ్రీ నంబర్ 14416కి ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జైలు సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుధం చూపించి.. అవగాహన కల్పించి

● పోలీస్ స్టేషన్‌ల్లో ఓపెన్‌హౌస్

ఇంద్రవెల్లి, అక్టోబర్ 23 : పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఆయుధాల వినియోగంపై ఉట్నూర్ సీఐ మొగిలి, ఇంద్రవెల్లి ఎస్ఐ సునీల్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నార్నూర్, అక్టోబర్ 23 : శాంతిభద్రతల పరిరక్షణ కోసమే పోలీసులు పని చేస్తున్నారని నార్నూర్ సీఐ రహీంపాషా అన్నారు. పోలీస్ అమరవీరుల స్మరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్‌హౌస్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పోలీసుల విధి నిర్వహణ, ఆయుధాల వినియోగం, కేసుల నమోదు, చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ గంగారెడ్డి, జాదవ్ కాంతారావు, పోలీసు సిబ్బంది నరేశ్, నరేందర్, నాగోరావ్, జైపంత్‌రావ్ పాల్గొన్నారు.

తాంసి, అక్టోబర్ 23 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పోలీసుల పనితీరు, విధి నిర్వహణపై జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఎస్ఐ శివరాం అవగాహన కల్పించారు. జీరో ఎఫ్ఐఆర్, రిమైడింగ్, పోలీస్ క్యాడర్స్, సైబర్ క్రైమ్ అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీకాంత్, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు పీడీ జక్కుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు సంతోష్, సతీశ్, గితేశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మర్వలేనివి

లక్ష్మణచాంద: ఆయుధాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

తలమడుగు, అక్టోబర్ 23: విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మర్వలేనివని ఎస్ఐ అంజమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకట్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద, అక్టోబర్ 23: పోలీసుల సేవలపై, పోలీసులు ఉపయోగించే ఆయుధాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని డీఎస్పీ గంగారెడ్డి పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు పోలీసు శాఖ వినియోగించే ఆయుధాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సోన్ సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ సుమలత, మామడ ఎస్ఐ సందీప్, నిర్మల్ ఎస్ఐ గోపి, ఏర్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

రక్తమోడిన రహదారి

ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి గాయాలు..

భైంసా టౌన్, అక్టోబర్ 23 : దేగాం గ్రామ శివారులో బుధవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని వేర్వేరు చోట్ల ఇద్దరు మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుభీర్ మండలం పాంగ్రా గ్రామానికి చెందిన నామద్కర్ సాయినాథ్(40) వాలేగాం గ్రామంలోని తన సోదరి పద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా.. దేగాం గ్రామ శివారులో గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో స్థానికులు 108 ఫోన్ చేసి అంబులెన్స్‌లో భైంసా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించాడని నిర్ధారించారు. సాయినాథ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అలాగే ముథోల్ మండలం సరస్వతీ నగర్‌కు చెందిన వాగ్మారే మురళి(45) దేగాం గ్రామ శివారులో గల రైసుమిల్లు సమీపంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. మురళి దేగాం గ్రామం నుంచి తన ఇంటికి తిరిగి వెళ్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. స్థానికులు గమనించి ఆటోలో భైంసా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పటికే మురళి మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మురళికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. అలాగే సుంక్లి గ్రామానికి చెందిన విఠల్ ద్విచక్రవాహనంపై ముథోల్ నుంచి భైంసా వైపు వస్తున్న క్రమంలో దేగాం గ్రామ సమీపంలోని వంతెన వద్ద ఎదురుగా వస్తున్న వాహనం ఇలేగాం గ్రామానికి చెందిన అతడిని ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు దవాఖానకు తరలించారు.

క్యాంటీన్ ప్రారంభం

ఎదులాపురం, అక్టోబర్ 23 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను బుధవారం కలెక్టర్ రాజర్షి షా ఎంపీ నగేశ్, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ పాల్గొన్నారు.

28న బీసీ కమిషన్ బృందం రాక

ఎదులాపురం, అక్టోబర్ 23 : స్థానిక సంస్థలవారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దమాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈనెల 28న ఆదిలాబాద్‌కు రానున్నదని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఆదిలాబాద్‌లోని జడ్పీ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీసీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరపనుందని తెలిపారు.

దరఖాస్తు చేసుకునేలా చర్యలు

ఎదులాపురం, అక్టోబర్ 23 : విద్యార్థులకు అవగాహన కల్పించి ఉపకారవేతనం కోసం దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం జిల్లా సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్‌తో పోస్టుమెట్రిక్ నూతన పద్ధతి ద్వారా అంతర్రాజాలంలో రిజిస్ట్రేషన్‌లు, 2023-24, 2024-25 పెండింగ్ ఉపకార వేతనాలపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులు ఉపకారవేతనాల కోసం నూతన పద్ధతి ద్వారా 3 దశల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలన్నారు.

అక్రమ లే అవుట్ల బండరాళ్ల తొలగింపు

ఎదులాపురం, అక్టోబర్ 23 : పట్టణంలోని భాగ్యనగర్, చిలుకూరి లక్ష్మీనగర్‌లో ఏర్పాటు చేసిక అక్రమ లే అవుట్ల బండలను జేసీబీ సహాయంతో అధికారులు తొలగించారు. ఇందులో ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఎదులాపురం, అక్టోబర్ 23 : ఆదిలాబాద్‌లోని రిమ్స్‌లో కాంట్రాక్టు ప్రాతిపదిక వివిధ విభాగాల్లో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్‌లు, అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్లు, సీఎంవో, సీఏఎస్ పోస్టుల భర్తీకి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న 10.30 గంటకుల నుంచి సాయంత్రం 4 గంటల వరకు డైరెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ 08732-358086, 98480576065 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

అక్రమ వసూళ్లకు పాల్పడితే శిక్షిస్తాం

ఇంద్రవెల్లి, అక్టోబర్ 23 : ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే వారిపై తుడుందెబ్బ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించడం జరుగుతుందని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్కా బాపురావ్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని కాగ్నే ఫంక్షన్‌హాల్‌లో తుడుందెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏజెన్సీలోని పలు అంశాలతో పాటు నవంబర్ 10 నుంచి 20వ తేది వరకు ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించే మహాసభల నిర్వహణపై ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్‌యూ) జిల్లా అధ్యక్షుడు దాదిరావ్, ఉట్నూర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, డివిజన్ అధ్యక్షుడు శంకర్, మండలాధ్యక్షుడు పుర్కా చిత్రు, తదితరులు పాల్గొన్నారు.

దేశీదారు పట్టివేత

బాసర, అక్టోబరు 23 : బిద్రెల్లి చెక్‌పోస్టు వద్ద బుధవారం దేశీదారును పట్టుకున్నట్లు సీఐ మల్లేశ్, ఎస్ఐ గణేశ్ తెలిపారు. వివరాల ప్రకారం..బిద్రెల్లి చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కామారెడ్డి జిల్లా బికునూర్‌కు చెందిన ప్రవీణ్ 16.5 లీటర్ల దేశీదారును తరలిస్తుండగా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సోయా బ్యాగుల దొంగతనం

కుంటాల, అక్టోబర్ 23 : అందకూర్ గ్రామానికి చెందిన రైతు కన్నం సత్యం తను కౌలుకు తీసుకున్న రెండు ఎకరాల భూమిలో సోయా పండించాడు. గ్రామంలో ప్రభుత్వ గోదాము ఉన్నా సరైన దారి లేక వెళ్లలేని పరిస్థితిలో తారు రోడ్డుపైనే ఆరబెట్టాల్సి వచ్చింది. మంగళవారం రాత్రి రూ.30వేల విలువ గల 6 క్వింటాళ్ల సోయా దొంగతనానికి గురైనట్లు రైతు తెలిపాడు. అనంతరం కుంటాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

గుడిహత్నూర్, అక్టోబర్ 23 : గుడిహత్నూర్ మండలం మన్నూర్ గ్రామానికి చెందిన ముండె బాలాజీ (40) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాలాజీ ఐచర్ వాహనం డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అమరావతి నుంచి చెన్నైకు సంత్ర పండ్ల లోడ్‌తో వెళ్తుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలు సమీపంలో మంగళవారం రాత్రి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో మృతి చెందాడు. ఈ సంఘటన గుడిహత్నూర్ పోలీసులకు సమాచారం అందడంతో కుటుంబ సభ్యులకు తెలియజేశామని ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 23 : నిర్మల్ పట్టణం గాజుల్‌పేట్ కాలనీకి చెందిన ఉజ్మ బేగం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోధన్‌కు చెందిన ఉజ్మ బేగం(31) నిర్మల్ పట్టణం గాజుల్‌పేట్ కాలనీకి చెందిన రహీం పాషాతో 2008లో వివాహం జరిగింది. ఆయన ఆర్టీసీలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఉజ్మ బేగంకు మానసిక పరిస్థితి సరిగాలేకపోవడంతో భర్త దవాఖానలో సైతం వైద్యం చేయించిన తగ్గలేదు. భర్త విధులకు వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఆమెకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కూతురు మృతిపై అనుమానాలు ఉన్నాయని తల్లి రషిదా బేగం ఫిర్యాదు చేయడంతో మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

యువకుడి..

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 23 : ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నిర్మల్‌లోని గాయత్రి టౌన్ షిప్‌లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కుభీర్ మండలం రంగ శివని గ్రామానికి చెందిన హనుమంతు(23) కూలీ పని చేసుకుంటు నిర్మల్‌లో ఉంటున్నాడు. తండ్రి సాయన్న గాయత్రి టౌన్ షిప్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. తండ్రితో ఉంటూ రోజు కూలీ పనికి వెళ్లే హనుమంతు మంగళవారం రాత్రి తండ్రి వద్దకు రాలేదు. కాలనీలోని చెట్టుకు ఉరి వేసుకున్నాడు. బుధవారం ఉదయం కాలనీ వాసులు తండ్రికి, పోలీసులకు సమాచారం అందించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గ్రంథాలయ పుస్తకాలను వినియోగించుకోవాలి

సోన్, అక్టోబర్ 23 : గ్రంథాలయ పుస్తకాలను వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. బుధవారం నిర్మల్ మండలం రత్నాపూర్‌కాండ్లీ గ్రామంలోని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి, రూమ్ టూ రీడ్ సంస్థ స్టేట్ మేనేజర్ నర్సింహాచారితో కలిసి ప్రాథమిక పాఠశాలలో ఆదర్శ గ్రంథాలయంను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు విజయ స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన కుమ్మరి శాలివాహన నాయకులు

ఎదులాపురం, అక్టోబర్ 23 : ఆదిలాబాద్ పట్టణ కుమ్మవారి శాలివాహన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌ను కుమ్మరి శాలివాహన సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు రామెల్లి లక్ష్మణ్, కట్కం రాజేందర్, పోతుగంటి రాజశేఖర్, మోహన్, విజయ్, రాపెల్లి హనుమంతు, ప్రశాంత్, రవీందర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

ఎదులాపురం, అక్టోబర్ 23 : జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్‌సీవో రాథోడ్ గోపీచంద్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ పవన్ నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం బీడీ కార్మికులను పట్టించుకోవడం లేదు

బోథ్, అక్టోబర్ 23: కాంగ్రెస్ ప్రభుత్వం బీడీ కార్మికులను పట్టించుకోవడం లేదని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్ అన్నారు. బుధవారం బోథ్‌లోని శంకర్‌రావ్ భవన్‌లో ఏఐటీయూసీ అనుబంధం బీడీ కార్మిక సంఘం జిల్లా 2వ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికుల పట్ల శ్రద్ధ తీసుకొని కనీస వేతనాలు, రూ.7500 ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్, బీడీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి భరత్, గోవర్ధన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులు పాల్గొన్నారు.

పార్థివ వాహనాన్ని వినియోగించుకోవాలి

బోథ్, అక్టోబర్ 23: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్థివ వాహనాన్ని ప్రతి ఒక్కరూ వినియోగింపకోవాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దవాఖానలో మృతి చెందిన మృతదేహాలను ఉచితంగా వారి స్వగృహానికి తరలిస్తారని తెలిపారు. రిమ్స్‌లో రెండు వాహనాలు, ఆసిఫాబాద్, మంచిర్యాలలో ఒక్కొక్క వాహనం అందుబాటులో ఉన్నాయన్నారు. వాహనాన్ని సద్వినియోగం చేసుకోవడానికి దవాఖాన ఆర్ఎంవో, సూపరింటెండెంట్‌ను సంప్రదించాలని సూచించారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 23 : వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని ఏజెన్సీ అదనపు డీఎంహెచ్‌వో మనోహర్ అన్నారు. బుధవారం పిట్టబొంగరం గ్రామంలోని పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పీహెచ్‌సీ పరిధిలోని ప్రసవాలు, చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డాక్టర్ ప్రతాప్ నాయక్, వైద్య సిబ్బంది శ్రీనివాస్, విజయ్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీలో జాతీయ సదస్సు

బాసర, అక్టోబర్ 23 : బాసర ఆర్జీయూకేటీలో బుధవారం జాతీయ సదస్సు నిర్వహించారు. వీసీ గోవర్ధన్ ఆదేశాల మేరకు మ్యాథమెటిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సును అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రణదీర్ సాగి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పలువురు వక్తలు ప్రసంగించారు. విద్యార్థులకు గణిత శాస్త్ర